విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు

మక్తల్, ఆగస్టు 25: దివంగత నేత చిట్టెం నర్సిరెడ్డి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు కోరారు. ఆదివారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చిట్టెం నర్సిరెడ్డి విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం సోమవారం ఉదయం మక్తల్ ట్యాంక్‌బండ్‌పై 11గంటలకు నిర్వహిస్తున్నామని, విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పాలమూరు ముద్దుబిడ్డ ఎంపీ శ్రీమతి డికె అరుణమ్మ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. విశిష్ట అతిథులుగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని చిట్టెం అభిమాన సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సమావేశంలో కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, ఇర్ఫాన సుల్తానా, నాయకులు అన్వర్ హుసేన్, వన్నెకారి రాజు, ఈశ్వర్ యాదవ్, సాదిక్, జట్ల సాగర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.4 లక్షల ఎల్‌వోసీ అందజేత

బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఆగస్టు 25: చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేయించిన రూ.4లక్షల ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, వివిధ గ్రామాల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

ఉద్యోగులను మోసం చేయడం కేంద్రానికి తగదు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 25: యునైటెడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) పేరుతో ఉద్యోగులను మరోసారి మోసం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యం.చంద్రకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఉద్యోగి కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే కోరుకుంటున్నామన్నారు. ఉద్యోగి కాంట్రిబ్యూషన్‌తో కొనుగోలు చేసుకునే పింఛన్ విధానాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. గతంలో మాదిరిగా ఉద్యోగులకు భద్రతతో కూడిన 1970 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ఏకీకృత పెన్షన్ విధానం మరో మోసమే..

ఏకీకృత పెన్షన్ విధభూనం మరో మోసమే అని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్, రవికుమార్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

గురుకుల పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలి

జడ్చర్ల, ఆగస్టు 25: గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం జడ్చర్ల పట్టణంలో పెద్ద గుట్ట దగ్గర మహాత్మా జ్యోతిబా పూలే నవాబ్‌పేట బీసీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. వసతిగృహంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తరగతి గదులు, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్‌లు అన్ని ఒకేచోట ఉండడం, సరైన వసతులు లేకపోవడం విద్యార్థులకుశాపంగా మారిందన్నారు. మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, లైటింగ్ లేదని, వర్షంనీరు గదుల్లో కురుస్తుందన్నారు. గురుకల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని, మెను ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని కోరారు. విద్యార్థుల సమస్యలను, వసతిగృహంలో మౌలిక వసతులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో బీసీసేన మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమ్‌రాజు, శివశంకర్, రాములు, వెంకటేస్, గోపాల్, శివ, రాములు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు B. Anjamma W/o B. Venkataiah, age 40 years, Occ: Business, R/o H.No.6-22, Bainla Geri, Koilkonda Vil & Mndl, Mahabubnagar Dist. **Applicant/ Borrower,** B. Venkataiah S/o B. Pedda Ashanna, age 48 years, Occ: Business, R/o H.No.6-22, Bainla Geri, Koilkonda Vil & Mndl, Mahabubnagar Dist. **Co-Borrowers/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The residential plot bearing No.10 (part) admeasuring 280 Sq.Yrds., out of Sy.No.364/1, situated at Koilkonda Village shivara of Koilkonda Mandal, Mahabubnagar Dist., which is bounded as under : **East:** 15ft wide road, **West:** Land of Rukkaiah, **North:** Plot No.9, **South:** Plot No.10 remaining part.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Surya Kumar S/o Ramulu, age 37 years, Occ: Business, R/o H.No.1-87/2, Golapally Village, Makthal Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower,** Kotthamale Shekar S/o Ramulu, age 43 years, Occ: Business, R/o H.No.1-87/2, Golapally Village, Makthal Mandal, Narayanpet Dist. **Co-Borrowers/ Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The residential plot bearing plot No.124-A admeasuring 150 Sq. Yrds., out of Sy.No.42/a, situated at Srinivasa Colony, Block-A, Chandapur Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.94-A, **West:** 25Ft wide Road, **North:** Plot No.123-A, **South:** Plot No.125-A.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Vusakolla Raju S/o Vusakolla Pentaiah, age 27 years, Occ: Business, R/o H.No.11-100, Gundmal Vig. & Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open plot No.20, constructed in residential plots admeasuring 150.00 Sq. Yrds., out of Sy.No.1712/A6/1, 1712/A, 1712/D, 1712/C2, 1712/D, 1712/B1, 1712/F, 1712/H1A, 172/LU/1 situated at Kosgi Village & Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Plot No.19, **West:** 20.00" Road, **North:** Plot No.18, **South:** Plot No.21

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Sravan Kumar S/o M. Mallesh, age 24 years, Occ: Business, R/o H.No.9-117, Dhanwada Village & Mndl, Narayanpet Dist. **Applicant/ Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential House bearing No.9-48, assessment No.1843, constructed in residential plot admeasuring 86.55 Sq.Yrds., ground floor RCC plinth area 681 SFT situated at Dhanwada Village, Dhanwada Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** House of Laxmaiah, **West:** CC Road, **North:** House of Chinna Anjaneyulu,, **South:** CC Road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Abdul S/o Mohammad Hussain, age 32 years, Occ: Business, R/o H.No.5-49, Jaklair Village, Makthal Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open Plot, constructed in residential plots admeasuring 100.00 Sq.Yrds., out of Sy.No.507 situated at Jaklair Village, Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Open Plot of Sanjeeva Reddy, **West:** Raichur to Hyderabad 100" Road, **North:** Plot of Abdul Nayem, **South:** Plot of P. Neelamma.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Baikadi Narsimulu S/o Baikadi Buchappa, age 39 years, Occ: Business, R/o H.No.3-68, Narva Mandal, Patherchad Village, Narayanpet Dist., **Applicant/ Borrower/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open Plot bearing No.11, constructed in residential plots admeasuring 150.00 Sq.Yrds., out of Sy.No.130/A, 130/AA, 130/E, 131/A, 131/AA, 131/E situated at Pallabuzuru Village, Narayanpet Dist., which is bounded as under: **East:** Plot No.17, **West:** 20.00" Road, **North:** Plot No.12, **South:** Plot No.10

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు C. Iswayya S/o C. Iswayya, age 48 years, Occ: Business, R/o H.No.4-12, Pothireddipally Village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The residential plot bearing Plot No.14 admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No.1714 & 1715, situated at Kosgi Village Shivara of Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 10 Ft wide road, **West:** Plot No.42, **North:** Plot No.15, **South:** Plot No.13.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

రోడ్డు లేక గిరిజనుల అవస్థలు

భూత్పూర్, ఆగస్టు 25: కేసీఆర్ ప్రభుత్వం మున్సిపాలిటీలోని ప్రతితండాకు బీటీ రోడ్డు పనుల కోసం రూ.12కోట్ల, 60లక్షలతో పనులను ప్రారంభించింది. కొన్ని తండాలకు రోడ్డు పనులను సైతం పూర్తి చేసింది. అంతలోనే సాధారణ ఎన్నికలు రావడంతో పనులు మరుగునపడ్డాయి. దీంతో తండాల్లో ఉన్న గిరిజనులు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురుస్తున్న ముసురు వర్షాలకు మట్టి రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

రోడ్డు బాలేదని మున్సిపాలిటీ ఆఫీస్‌లో ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. దీనివల్ల తండాలకు 108వాహనం కూడా రావడంలేదు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

– సోమ్లానాయక్, అమృతండా, భూత్పూర్

వర్షంకురిస్తే అంతే సంగతి

చిన్నపాటి వర్షం కురిసినా ఈ రోడ్డు గుండా వాల్యతండా, అమృతండా, భగవాన్‌తండా, కొత్తూర్, పెద్దతండాకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కేసీఆర్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మున్సిపాలిటీలోని ప్రతి తండాకు బీటీ రోడ్డును మంజూరు చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తండాలను పూర్తిగా విస్మరిస్తోంది. రోడ్ల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

– శ్రీనివాస్‌గౌడ్, వాహనదారుడు, అన్నాసాగర్

గుంతలమయంగా వాల్యాతండా మట్టి రోడ్డు

ట్రాఫిక్ సీఐకి సన్మానం

ట్రాఫిక్ సీఐ భగవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 25: మహబూబ్‌నగర్ ట్రాఫిక్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భగవంతురెడ్డిని ఆదివారం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, రాఘవేందర్‌గౌడ్, రాంచందర్‌జీ, మల్లికార్జున్, భానుప్రతాప్, అన్సార్ ఉన్నారు.

గ్రీటింగ్ టెస్ట్‌లో ప్రతిభ

బెల్టులు ప్రదానం చేసిన నిర్వాహకులు

మక్తల్, ఆగస్టు 25: డ్రాగన్ చోటే కాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన గ్రీటింగ్ టెస్ట్ లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని డ్రాగన్ చోటే కరాటే డు ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు శాలంబింగ్ ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక రేడియంట్ హై స్కూల్లో 100 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులకు గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించామని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు అందజేశామన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్, మాజీ ఎంపీటీసీ వల్లంపల్లి లక్ష్మణ్, కరాటే మాస్టర్లు అమ్రేష్, అంజన్ ప్రసాద్, సలీం, అశోక్ కుమార్, అనిల్, విద్యార్థులు ఉన్నారు.

కృష్ణాష్టమి వేడుకలకు సర్వం సిద్ధం

మక్తల్, ఆగస్టు 25: మక్తల్ పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారని ఆలయ కమిటీ పునర్నిర్మాణ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరాములు అన్నారు. ఆదివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం జల్దిబిందె కార్యక్రమం, రాత్రి 11:51గంటల తర్వాత శ్రీకృష్ణుడి డోలారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, మంగళవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పాలవుట్ల కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

బీజేపీకి కార్యకర్తలే బలం

- **మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆగస్టు 25: క్షేత్రస్థాయిలో కార్యకర్తలే బీజేపీకి బలం, బలగం అని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సభ్యత్వాలపై దిశా నిర్దేశం చేశారు. సభ్యత్వాలను మరింత పెంచాలన్నారు. ముఖ్యంగా హిందువులంతా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యార్థికి అభినందన

శ్రీ హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్ కోటకదిర వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడో జాతీయ స్థాయి కరాటే అండ్ కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బ్లాక్‌బెల్ట్ జె.శివశంకర్ కటాస్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ఎంపీ డీకే.అరుణ అభినందించారు. ఈ కార్యక్రమాల్లో భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కోటకదిర వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శివశంకర్‌ను అభినందిస్తున్న ఎంపీ డీకే.అరుణ

గ్రామీణ క్రీడాకారులు తరలిరావాలి

క్రీడాపోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 25: గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులుగా ఎదిగేందుకు తరలిరావాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం క్రీడా వ్యవహారాల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో ఐదో అంతర్ జిల్లా బాస్కెట్‌బాల్ చాంపియన్ షిప్ 2024 పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేయగా, వారిచేత గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలనుంచి అధిక సం ఖ్యలో క్రీడాకారులను వెలికితీసేందుకు త్వరలోనే సీఎం కప్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఎన్‌పీ వెంకటేశ్, డీవైఎస్‌వో శ్రీనివాసులు, బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జాకీర్, ప్రధాన కార్యదర్శి నసరుల్లా హైదర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాస్కెట్ బాల్ టోర్నీ..

రాష్ట్రస్థాయి అండర్ –16 బాస్కెట్ బాల్ క్రీడాపోటీలు మహబూబ్‌నగర్‌లోని స్టేడియం మైదానంలో ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. రెండ్రోజులు నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న ఔట్ డోర్, ఇండోర్ గేమ్‌కు వివిధ జిల్లాల నుంచి బాలురు, బాలికలు 500మంది పాల్గొన్నారు. మొదటి రోజు ఆదివారం హోరాహోరీగా సాగిన పోటీలో ఎనిమిది జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి. బాలికల నుంచి నల్లగొండ, హైదరాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ కాగా, బాలుర నుంచి నిజామాబాద్, నల్లగొండ, జగిత్యాల, రంగారెడ్డి జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి.

గణేశ్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

పాలమూరు, ఆగస్టు 25: గణేశ్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ గణేశ్ భవన్‌లో నిర్వహించిన గణేశ్ ఉత్సవ సమితి సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ధార్మిక కార్యక్రమాల్లో రాజకీయ ప్రమేయం ఉండరాదని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అవకాశం డిసెంబర్ 3నాడు మీకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మద్దియాదిరెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, సుధాకర్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, అబ్దుల్‌హక్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, యువజప సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర సహాయకార్యదర్శి విజయలక్ష్మి

ఆడపిల్లల రక్షణకు కఠిన చట్టాలు తేవాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 25: ఆడపిల్లల రక్షణ కోసం ప్రభుత్వాలు కఠిన చట్టాలు అమలుచేయాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని భగత్‌సింగ్ భవన్‌లో జరిగిన పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో ప్రతిరోజు ఏదో ఒక చోట మహిళలపై అత్యాచారం, హత్యలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కలకత్తాలో మృతి చెందిన వైద్యురాలి కుటుంబ సభ్యులకు రూ.10కోట్ల ఆర్థిక సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సౌజన్య, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, నాయకులు సునీత, చంద్రకళ, మంజుల, అనిత, రాధిక పాల్గొన్నారు.

సారా పట్టివేత

నారాయణపేట, ఆగస్టు 25: మండల పరిధిలోని నల్లగుంటతండాలో ఆదివారం నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి సారా పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ కథనం ప్రకారం.. సారా తయారు చేస్తున్నారన్న సమాచారంతో మహబూబ్‌నగర్ ఎక్సైజ్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి 6 లీటర్ల సారా, 50లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేసి, ఇద్దరు మహిళలపై కేసులు నమోదు చేశామని తెలిపారు. దాడుల్లో డీటీఎఫ్ సీఐ కవిత, ఎస్సై గురువయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యసమాజ్‌లో గాయత్రి యజ్ఞం

ఊట్కూర్, ఆగస్టు 25: శ్రావణమాసం సందర్భంగా స్థానిక ఆర్యసమాజ్ మందిరంలో ఆదివారం సామూహిక గాయత్రి యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞబ్రహ్మ ప్రియదత్తు శాస్త్రి మాట్లాడుతూ ధర్మాన్ని మనం రక్షిస్తే.. ధర్మం మనల్ని రక్షిస్తుందన్నారు. భజనలు, ప్రవచనాలతో ఆకట్టుకున్నారు.

మా భూములు మాకే అప్పగించాలి

మాగనూరు, ఆగస్టు 25: కృష్ణ–హిందూపూర్ గ్రామాల మధ్యలో శేషాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయకపోవడంతో భూములు కోల్పోయిన రైతులు, భూములు తిరిగి ఇవ్వాలని కోరుతున్నారు. ఈ మేరకు ఆదివారం ఇందుకూరు శివారులో మాట్లాడుతూ హిందూపూర్–కృష్ణ మధ్యలో 1992లో ఇప్పటి ప్రభుత్వం హిందూపూర్ కృష్ణ గురుజాల్ తంగిడికి గ్రామాల రైతులనుంచి దాదాపు 600ఎకరాలకు పైగా భూములు సేకరించి అగర్వాల్ గ్రూప్స్, సూర్య గ్రూప్స్ కంపెనీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుందని తెలిపారు. అక్కడ పెద్దఎత్తున శేషాద్రి ప్లాంట్ ఏర్పాటు చేసి అందులో భూములు కోల్పోయిన వారికి ఉపాధి కల్పిస్తామని 30ఏళ్ల కిందటే చాలా తక్కువ ధరకు తీసుకున్నారు. ఇప్పుడు ప్లాంట్ ఏర్పాటు చేయకుండా 600 ఎకరాలు అమ్మడానికి పెట్టారని వాదనలు వినిపిస్తున్నాయని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకే తిరిగి అప్పగించాలని ఇందుకూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో తీర్మానం చేసి న్యాయ పోరాటానికి సిద్ధమయ్యారు. కార్యక్రమంలో రైతులు అమర్ దీక్షిత్, డీకే కృష్ణప్ప, జగదీశ్‌గౌడ్, ఎక్స్ ఎంపీపీ మల్లం గౌడ్, మల్లు రెడ్డి, మళ్లీ పటేల్, శివాజీ మౌలాలి, దేవేంద్రప్ప పాల్గొన్నారు.

హిందూపూర్‌లో రైతుల సమావేశంలో మాట్లాడుతున్న అమరదీక్షిత్

కదులుతున్న బస్సులో నుంచి దూకిన మహిళ

- **మాగనూరులో ఘటన**
- **తీవ్రగాయాలవడంతో హైదరాబాద్‌కు తరలించిన పోలీసులు**

మాగనూరు, ఆగస్టు 25: కదులుతున్న బస్సులోంచి దూకిన మహిళ తలకు తీవ్రగాయాలైన ఘటన మాగనూరులోని ఎమ్మార్వో కార్యాలయ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. ఇద్దరు మహిళలు మాగనూరులో రాయచూర్ వెళ్లేందుకు బస్సు ఎక్కారు. వారు కల్లు తాగి ఉన్నారని, కల్లు ప్యాకెట్లతో బస్సు ఎక్కడంతో వాటిని గమనించిన కండక్టర్ ఓ మహిళను అక్కడే దింపి, బస్సును కదిలించాడు. ఇంకో మహిళ కల్లు ప్యాకెట్లతో బస్సులో కూర్చుని ఉండగా ఎమ్మార్వో కార్యాలయ సమీపంలో రాగానే ఆమెను కూడా దిగమని చెప్పాడు. బస్సు నిదానంగా పోతుండగా ఆ మహిళ వెంటనే లేచి తన బ్యాగును బస్సులో నుంచి కిందికి పడేసి, బస్సు ఆపేలోపు దూకేసింది. దీంతో తలకు బలమైన గాయాలయ్యాయి.

స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని మక్తల్ ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. గాయపడిన మహిళను బసమ్మగా గుర్తించామని ఎస్సై అశోక్‌బాబు తెలిపారు.

బస్సులో నుంచి దూకి గాయపడిన బసమ్మ

ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశం

మరికల్, ఆగస్టు 25: మండల కేంద్రంలోని హన్‌వాడ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ఆదివారం దేవాలయ ప్రాంగణంలో అన్ని కులసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని, కుల సంఘాలు, రాజకీయ నాయకులు, యువకులు, అందరి సహకారంతో అలయాభివృద్ధికి శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ధన్వాడ, ఆగస్టు 25: శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగూరావు నామాజీ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ కేవలం 40శాతం మందికే చేశారన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం బీజేపీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష చేపడతామన్నారు.

ధర్మజాగరణ కమిటీల ఏర్పాటు

ధన్వాడ, ఆగస్టు 25: మాతమార్పిడీలను అరికట్టేందుకు అంటారానితన్నాన్ని నిర్మిలించేందుకు హిందువుల్లో చైతన్యం తేవాలని గ్రామాల్లో ధర్మజాగరణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ధర్మజాగరణ కమిటీ మండల నాయకులు నీరిటి నారాయణ, అశ్విని సత్యనారాయణ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి శనివారం హిందువులు దేవాలయానికి వెళ్లాలని, సంస్కృతీ సంప్రదాయాలను తెలుపుతామన్నారు.

పీయూలో నేడు ఉట్లు కొట్టే కార్యక్రమం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 25: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని ఈనెల 26న సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో ఉట్టి కొట్టే సంబరం నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అర్జున్ తెలిపారు. వర్సిటీ పీజీ కళాశాల మైదానంలో సాయంత్రం 4గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొనాలని కోరారు.

పొరుగు సేవల కింద టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 25: మహబూబ్‌నగర్ జిల్లాలోని మైనారిటీస్ రెసిడెన్సియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఉర్దూ, సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులలో ఔట్‌సోర్సింగ్ టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఇన్‌ఛార్జ్ అధికారి ఆర్.ఇందిర తెలిపారు. ఆయా సబ్జెక్టుల్లో డిగ్రీ, పీజీ, బీఎడ్ పూర్తి చేసి ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు వారి దరఖాస్తులను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బ్రైట్ స్కూల్‌లో ఈనెల 26లోపు అందజేయాలన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూల ద్వారా మొత్తం 8ఖాళీపోస్టులు భర్తీ చేస్తామని, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8341147930ను సంప్రదించాలని పేర్కొన్నారు.

బీసీల ఆరాధ్యుడు బీపీ మండల్

బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 25: బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యాడు బీపీ మండల్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్ అన్నారు. మండల్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ ఓబీసీల రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా ప్రారంభం కావడానికి మార్గం సుమగం చేసి, రాజకీయంగా బీసీలు ఎదిగేందుకు కృషి చేసిన మహనీయుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అన్నారు. కులగణన జరిగితే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షుడు బుగ్గన్న,జాంగ్రా సంఘం అధ్యక్షుడు మహేందర్, రజక సంఘం జాతీయ దోబి కన్వీనర్ శ్రీనివాస్, ఆంజనేయులు, ఆశన్న, సత్యం, బాల్‌చందర్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసు

నారాయణపేట, ఆగస్టు 25: మద్యం తాగి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ కానిస్టేబుళ్లు నరేశ్, గోవిందురెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడితే జరిమానాతో పాటు జైలుశిక్ష ఉంటుందన్నారు. వాహనదారులు మెయిన్ రోడ్డుపై పార్కింగ్ చేయరాదని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులు, విద్యార్థులు, కూలీలను ఎక్కించుకోరాదన్నారు. ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం

సన్మానం పొందిన వ్యాయామ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, డీఈవో తదితరులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 25: మహబూబ్‌నగర్‌లోని బాలుర జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో ఆదివారం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాశాఖ అధ్యక్షుడు బి.జగన్మోహన్‌గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. క్రమశిక్షణను నేర్పాలని, మంచి క్రీడాకారులను తయారు చేసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, డీఈవో రవీందర్, కృష్ణమోహన్, రాఘవరెడ్డి, వేణుగోపాల్, లక్ష్మణ్‌యాదవ్, వడెన్న, రమేశ్‌బాబు, సుధార్‌రెడ్డి ఫీర్ మహ్మద్‌సాదిక్ పాల్గొన్నారు.